RNI NO : TELTEL/2023/88524

మెదక్ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 298
బుధవారం, అక్టోబర్ 14, 2026 , పేజీలు - 4 వెల : 2/-

ఒక దారి మూసుకుపోయిన ప్పుడు తప్పకుండా మరో దారి తెరిచి ఉంటుంది, దాన్ని గుర్తించగలగడమే విజయానికి మార్గం
– అలెగ్జాండర్ గ్రాహంబెల్

భారత ఆర్థిక వృద్ధిరేటు
చైనా కంటే మెరుగ్గా ఉంది

దిల్లీలో బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ.



దిల్లీ: భారతదేశ ఆర్థిక వృద్ధిరేటు చైనా కంటే మెరుగ్గా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం అన్నారు. దిల్లీలో బ్లూమ్‌బర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌లో పాల్గొన్న ప్రధాని మోదీ, ప్రస్తుతం భారత ఆర్థిక వృద్ధిరేటు 7 శాతంగా ఉందని అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి సాధికారత కల్పించడం తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పెట్టుబడులకు భారత్ సరైన గమ్యస్థానం అవుతుందని, డిజిటల్ నైపుణ్యాలు భారత్‌కు గేమ్ ఛేంజర్‌గా నిలుస్తాయని అన్నారు. సాధికారతకు శక్తి అనే చేతిలో ఉందనేది ముఖ్యం కాదని, ప్రజల ప్రయోజనం కోసం దానిని ఎలా వినియోగిస్తున్నారనేదే అసలు ప్రశ్న అని ఆయన పేర్కొన్నారు. సాంకేతికత, డేటా, జ్ఞానం, ఆవిష్కరణలు శక్తి వనరులుగా ఆవిర్భవించాయని, లక్షలాది మందికి అవకాశాలు కల్పించడానికి వాటిని ఉపయోగించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. తొలిసారిగా ఈ ఫోరమ్‌ను భారత్‌లో నిర్వహించాలన్న నిర్ణయాన్ని మోదీ స్వాగతించారు. "ఏటా ఈ ఫోరమ్‌లో మనం ఆర్థిక వ్యవస్థ, ఇంధనం మొదలైన వాటి గురించి చర్చిస్తాం. తొలిసారిగా ఇది భారత్‌లో జరుగుతోంది. మైథేల్ ఎంచుకున్నారు" అని ప్రధాని మోదీ అన్నారు. దృక్పథంతో తాను బ్లూమ్‌బెర్గ్ న్యూ ఎకానమీ ఫోరమ్‌కు వచ్చానని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం అన్నారు. అధికారం ఎవరి

రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందే
- నేతలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

- దిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
- దిల్లీలో అందుబాటులో ఉన్న నేతలతో పీసీసీ అధ్యక్షుడితో కలిసి సమావేశమయ్యారు.



హైదరాబాద్ :
తెలంగాణ రాష్ట్రంలో నెలకొన్న కరవు, విద్యుత్ కొరత, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తదితర అంశాలపై నేతలతో సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. దిల్లీలోని రేవంత్ రెడ్డి నివాసంలో నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. దిల్లీలో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం, పీసీసీ అధ్యక్షుడు సమావేశమయ్యారు. గంటకుపైగా కొనసాగిన సమావేశంలో వివిధ అంశాలు చర్చకు వచ్చాయి. ఈ సమావేశంలో మంత్రులు, ఎమెల్యేలు సైతం పాల్గొన్నారు.రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవాల్సిందేగ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని, రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గెలుపే లక్ష్యంగా పని చేయాలని మంత్రులకు, ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌లు దిశానిర్దేశం చేశారు. ఎవరి పరిధిలో వాళ్లు గట్టిగా పని చేయాలని, పట్టభద్రుల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దని సీఎం స్పష్టం చేశారు. ఓటర్ల నమోదు నుంచి పోలింగ్ వరకు ప్రతి విషయంలోనూ ప్రత్యేక దృష్టి పెట్టాలని రేవంత్ రెడ్డి నాయకులకు సూచించారు.నల్గొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాల పట్టభద్రుల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, హైదరాబాద్ రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల పట్టభద్రుల స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా సామా రామ్మోహన్ రెడ్డిలు పోటీ చేస్తున్నారు. ఇప్పటికే ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడంతోపాటు ఆయా నాయకులతో సమావేశమవుతూ తమ గెలుపునకు కృషి చేయాలని కోరుతున్నారు.కార్యాచరణతో ముందుకెళ్లాలిమంత్రులు, ఎమ్మెల్యేలతో గంటకుపైగా జరిగిన సమీక్ష సమావేశంలో పట్టభద్రుల ఎన్నికలతోపాటు రాష్ట్రంలోని కరవు పరిస్థితులు, విద్యుత్తు కొరత లాంటి అంశాలు కూడా చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ అంశాలపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను ఎక్కడక్కడ తిప్పి కొట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఎన్నికలు జరుగుతున్న ఆరు ఉమ్మడి జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు సమన్వయంతో పని చేయాలని, రెండు స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించేలా ఇప్పటి నుంచే కార్యాచరణతో ముందుకెళ్లాలని సీఎం సూచించారు. పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్?లు నేతలకు దిశానిర్దేశం చేశారు.

సైబర్ నేరగాళ్ల కొత్త ప్లాన్ - 'నో' అని రిప్లై ఇచ్చినా
మీ బ్యాంకు ఖాతా ఖాళీ



హైదరాబాద్ :మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నారు. రోజుకో కొత్త రీతిలో మోసాలకు పాల్పడుతున్నారు. ఓటీపీలు లేకుండా, లింకులను క్లిక్ చేయకుండానే ఖాతాలోని నగదును కాజేస్తున్నారు. నిరంతరం సైబర్ నేరగాళ్లపై నిఘా ఉంచినా, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నా నేరగాళ్లు రోజుకో కొత్త మార్గంలో ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు. విదేశీ నంబర్ల నుంచి వాట్సప్‌కు మెసేజ్‌లు పంపి, బ్యాంకు ఖాతాలను ఖాళీచేస్తున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. బాధితులు ఓటీపీలు షేర్ చేసినా, లింక్‌లను క్లిక్ చేసినా, సైబర్ నేరగాళ్ల నుంచి వాట్సాప్ ద్వారా వచ్చిన మెసేజ్‌లకు కేవలం నో (చీశీ) అని సమాధానం ఇచ్చినా నష్టపోయే ప్రమాదం ఉందని అప్రమత్తం చేశారు.ఎలా మోసాలు చేస్తున్నారంటేగుర్తుతెలియని, అంతర్జాతీయ ఫోన్? నంబర్ల నుంచి బాధితుల వాట్సప్? నంబరుకు సందేశాలు పంపుతారు. మీ బ్యాంకు ఖాతా నుంచి కొంత సొమ్ము డెబిట్ అయిందని, నేరగాళ్లు నకిలీ మెసేజ్?లు పంపుతారు. వీటిని చూసి బాధితులు ఆందోళన చెందుతారు. ఈ పరిస్థితులను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటారు. 'ఈ లావాదేవీని మీరు చేయకుంటే నో అని రిప్లై ఇవ్వండి' అని ఇంకో మెసేజ్ పెడతారు. నగదు కోల్పోయామనే బాధలో ఉన్న వ్యక్తులు, పూర్తి సమాచారం తెలుసుకోకుండా వెంటనే 'నో' అని రిప్లై ఇస్తున్నారు. దీంతో వెంటనే వారి ఖాతాలోని సొమ్మంతా క్షణాల్లో మాయమవుతోంది.'నో' అని పంపగానే లింక్‌యాక్టివేట్‌ఈ తరహా ఆన్‌లైన్ మోసాలను సాంకేతిక భాషలో 'ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్‌అటాక్' అంటారని సజ్జనార్? పేర్కొన్నారు. రెండోసారి పంపించే మెసేజ్‌లో పైకి కనిపించని (హిడెన్) లింక్స్ ఉంటాయని, వాటికి మాల్‌వేం ప్రిస్ట్రిల్లు ఉంటాయన్నారు. మ అవి యాక్టివేట్ అవుతాయని వివరించారు.ఆపై ఫోన్‌ను నేరగాళ్లు సులువుగా హ్యాక్ చేస్తారని వెల్లడించారు. ఆపై బ్యాంకు ఖాతాలోని సొమ్మును సులువుగా కాజేస్తారని పేర్కొన్నారు.

ఎన్నికల్లో గెలవలేక రాజ్యంగ సంస్థలపై
దండయాత్ర.



ఢిల్లీ, అక్టోబర్ 13: దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ చేస్తున్న నిరసన డ్రామాలు చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ తన స్థాయి మరిచిపోయి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. గతంలో లోక్‌సభ స్పీకర్ రాజీనామా అన్నారని.. ఇప్పుడు సీఈసీ రాజీనామా అంటున్నారని అన్నారు. ప్రధాని మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్‌పై ఆరోపణలు చేస్తున్నారని.. చివరికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గద్దెదిగాలని కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతోందని మండిపడ్డారు.సుప్రీంకోర్టు సీజేఐ రాజీనామా చేయాలనడం శోచనీయమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. వేలాదిగా సుప్రీంకోర్టుకు వెళ్లి న్యాయమూర్తులపై ఒత్తిడి తెచ్చి బెదిరిస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలలో గెలవడం చేతగాక రాజ్యాంగ సంస్థలపై దండయాత్ర చేస్తున్నారని విరుచుకుపడ్డారు. 60 ఏళ్ల పరిపాలించిన కాంగ్రెస్ మానసికస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని అన్నారు. ప్రజల మద్దతు లేకుండా అనేక ఏళ్లుగా వరుసగా ఓడిపోతుంటే దానికి ఎన్నికల సంఘం ఏ విధంగా బాధ్యత తీసుకుంటుందని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిని బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు.

ఏజెన్సీలోని కానిస్టేబుల్ పోస్టుల్లో ఎస్టీలకు
75 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి



హైదరాబాద్ :
తెలంగాణ ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ పోస్టుల్లో షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ)కు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తెల ంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవి త డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే జోక్యం చేసుకోవాలని ఆమె కోరారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1988లో జారీ చేసిన జీవో 109, తెలంగాణ ఏర్పడిన తర్వాత 2018లో విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ 49 ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లోని కానిస్టేబుల్ ఉద్యోగాల్లో ఎస్టీలకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని కవిత పేర్కొన్నారు. అయితే, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల జారీ చేసిన 2026 పోలీస్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్‌లో ఈ నిబంధనను అమలు చేయలేదని ఆమె ఆరోపించారు. దీనివల్ల ఆదివాసీ, గిరిజన యువత కానిస్టేబుల్ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు.గతంలో 2015, 2018, 2022 సంవత్సరాల్లో విడుదలైన కానిస్టేబుల్ నోటిఫికేషన్లలో ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆదివాసీ, గిరిజన యువతకు 75 శాతం రిజర్వేషన్లు అమలు చేశారని గుర్తుచేశారు. కానీ, 2026 నోటిఫికేషన్‌లో ఎందుకు అమలు చేయడం లేదని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ నిర్ణయంతో ఆసిఫాబాద్, నాగర్‌కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, మంచిర్యాల, వరంగల్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని గిరిజన యువత 400కు పైగా కానిస్టేబుల్ పోస్టులను కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.

సింగరేణిలో 15 రోజుల్లో
కారుణ్య నియామకాలు

హైదరాబాద్, అక్టోబర్ 13:
సింగరేణిలో 38,738 మంది పర్మనెంట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు 29,715 మంది పని చేస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. వారి సంక్షేమం కోసం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. (మంగళవారం) మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణిలో కారుణ్య నియామకాలను 15 రోజుల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. మారుపేర్ల అంశానికి సంబంధించి 15 రోజుల్లో శాశ్వత పరిష్కారం చూపిస్తామన్నారు. మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ కోసం కార్మికులు కొత్తగూడెం వెళ్లాల్సి వస్తోందని.. ఇకపై సింగరేణిలో ఏరియా ఆస్పత్రుల్లోనే మెడికల్ ఇన్‌వ్యాలిడేషన్ పరీక్షలు చేసే సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు.కరోనా సమయంలో విధులకు హాజరుకాకుండా డిస్మిస్ అయిన వారిని విధుల్లోకి తీసుకోవాలని నిర్ణయించామని డిప్యూటీ సీఎం వెల్లడించారు. వన్ టైమ్ ఆప్షన్ కింద వారికి అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. సింగరేణికి చెందిన 1250 ఎకరాల్లో జీవో 76 ప్రకారం అర్హులకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇస్తామన్నారు. ఇప్పటికే ఆక్రమణలో ఉన్న వారిలో అర్హులకు పట్టాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. హౌసింగ్ కాలనీ నిర్మించి కార్మికులకు అందిస్తామని.. కార్మికుల సొంత ఇంటి కలను నిజం చేస్తామని చెప్పారు. నెహ్రూ హౌసింగ్ కాలనీ పేరిట ఇళ్ల నిర్మాణం చేపడతామన్నారు.ఏరియా హాస్పిటల్స్‌ను కార్పొరేట్ హాస్పిటల్స్‌కు దీటుగా



అభివృద్ధి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్లు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణి ప్రాంతాల్లో ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

'చాలా దారుణంగా
ప్రవర్తిస్తున్నారు'
- హూతీల దాడులపై ట్రంప్ ఫైర్



అమెరికా:సౌదీ అరేబియాపై యెమెన్‌కు చెందిన హూ తీ తిరుగుబాటుదారులు వరుస దాడులకు పాల్పడుతుండటంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా స్పందించారు. హూతీలు చాలా దారుణంగా వ్యవహరి స్తున్నారని, వారి చర్యలు ఏమాత్రం ఆమోద యోగ్యం కాదని వ్యాఖ్యానించారు. మంగళ వారం మీడియాతో మాట్లాడుతూ ట్రంప్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

హరీశ్ రావు మామ హనుమంతరావుకు
హైకోర్టులో ఊరట



హైదరాబాద్ :బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మామ మాధవరావు హనుమంతరావుకు సంబంధించిన భూవివాదం కేసులో తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆయనపై ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని అధికారులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది.సిద్దిపేట జిల్లా కొండపాక మండలం వెలికట్ట గ్రామంలోని 3.22 ఎకరాల భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోనుందంటూ సెప్టెంబర్ 29న రెవెన్యూ అధికారులు హనుమంతరావుకు షోకాజ్ నోటీసు ఇచ్చారు. ఈ నోటీసును సవాలు చేస్తూ ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ పిటిషనర్‌ను ఆ భూమి నుంచి ఖాళీ చేయించడం వంటి చర్యలకు పాల్పడవద్దని ఆదేశించారు.పిటిషనర్ తరఫున సీనియర్ కౌన్సిల్ జె. రామచంద్రరావు వాదనలు వినిపిస్తూ... తన క్లయింట్ చాలా ఏళ్ల క్రితమే పట్టాదారు నుంచి చట్టబద్ధంగా భూమిని కొనుగోలు చేశారని కోర్టుకు తెలిపారు. ముందుగానే ఒక నిర్ణయానికి వచ్చి ఈ నోటీసులు జారీ చేశారని వాదించారు. వాదనలు విన్న న్యాయస్థానం, ఈ వ్యవహారంలో పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించింది. అనంతరం కేసు తదుపరి విచారణను నవంబర్ 2వ తేదీకి వాయిదా వేసింది.

దసరా వేడుకలకు మాజీ మంత్రి హరీష్ రావును

ఆహ్వానించిన మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



అమీన్‌పూర్, అక్టోబర్ 13:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమీన్‌పూర్ గ్రామ పరిధిలోని పెద్ద చెరువు వద్ద నిర్వహించనున్న రావణ దహన మహోత్సవానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురం గారెడ్డి మర్యాదపూర్వకంగా ఆహ్వానిం చారు.అమీన్‌పూర్ గ్రామ పెద్దలతో కలిసి పాండురంగారెడ్డి మాజీ మంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. పెద్ద చెరువు ప్రాంగణంలో తమ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించనున్న దసరా సంబరాలు, రావణ దహన కార్యక్రమానికి ముఖ్య అతి థిగా విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు మాజీ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ కౌన్సిలర్ కృష్ణ, బిజిలి రాజు, అమీన్‌పూర్ గ్రామ పెద్దలు, పట్లోళ్ల ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, కొల్లూరు యాదగిరి, హరి నాథ్, స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అడవి పందిని ఢీకొని

ఐ కె పి సి ఏ మృతి

మంచిర్యాల జిల్లా.
అక్టోబర్ 13. (మెదక్ టు డే న్యూస్)

లక్షట్ పేట మండలం గుల్లకోట స్టేజి సమీప ంలో అడవిపందిని ఢీకొని బైక్ పై వస్తున్న దుర్గం రాములు అనే 48 సంవత్సరాల వ్యక్తి మృతి చెందాడు. మృతుని స్వగ్రామం దౌడే పల్లి. ఐకెపిలో సి ఎ గా పని చేస్తున్నాడు. నిన్న ఉదయం నాలుగు గంటలకు అంజనీపుత్ర రియల్ ఎస్టేట్ కి చెందిన కొంతమంది ఏజెంట్లతో కలిసి విజయవాడ దైవదర్శనం కి వెళ్తున్న అని చెప్పి ఇంటి నుండి తన బైక్ పై వెళ్లి బైక్ మంచిర్యాల రైల్వే స్టేషన్ లో పెట్టి విజయవాడ దైవదర్శనం ముగించుకుని అర్ధరాత్రి ఒంటిగంట దాటిన తర్వాత ట్రైన్ దిగి తన బైక్ పై దౌడేపల్లి స్వగ్రామానికి వస్తున్న క్రమంలో గుల్లకోట స్టేజ్ సమీఎ ంలోని రహదారిపై అడవి పంది అడ్డు రావడంతో దాన్ని తప్పించబోయి అడవి పంది



ఢీకొని కిందపడి తలకు బలమైన రక్తపు గాయమై అక్కడికక్కడ చనిపోయాడు మృతు నికి భార్య ఇద్దరు కుమారుల సంతానం కల రు మృతుని భార్య సుభాషిని ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరు గుతుంది.అని లక్షేటీపేట్ పోలీస్ స్టేషన్ గోపతి. సురేష్ తెలియజేసారు.

కోరుట్ల నియోజకవర్గంలో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి 40 లక్షలు మంజూరు.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



జగిత్యాల జిల్లా :
అక్టోబర్ 13 (మెదక్ టుడే న్యూస్)

కోరుట్ల నియోజకవర్గంలోని మెట్టుపల్లి మండలం ఏ ఎస్ ఆర్ తండా గ్రామపం చాయతీ భవన నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు మల్లాపూర్ మండలంలోని ఓబులాపూర్ తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం 20 లక్షల రూపాయలు వివిజి రామ్ జి పథకం ద్వారా మంజూ రయ్యాయని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఈరోజు విల ేకరులనెబ తెలియజేసారు. సెప్టెంబర్ 18వ తేదీన తాను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మం త్రి శ్రీమతి సీతక్కను కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేయగా ఆమె తక్షణమే స్పందించి మంజూరు చేయించారని అన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రి శ్రీమతి సీతక్కలకు కృతజ్ఞతలు తెలిపారు.

చేగుంటలో రజక సంఘాల రాస్తారోకో



● చాకలి ఐలమ్మ విగ్రహ ధ్వంసం ఘటనపై ఆగ్రహం

చేగుంట అక్టోబర్ 13 మెదక్ టుడే న్యూస్

మెదక్ పట్టణ కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐల మ్మ విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు అర్ధరాత్రి వేళ ధ్వంసం చేయడం తీవ్ర కలకలం రేపింది.ఈ అమానుష ఘటన వెలుగులోకి రావడంతో స్థానికంగా తీవ్ర ఉద్రి క్త పరిస్థితులు నెలకొన్నాయి. సామాజిక ఉద్య మాలకు, ఆత్మగౌరవ పోరాటాలకు ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై రజక సంఘాలు మండిపడ్డాయి. ఈ నేపథ్యంలో చేగుంట మండల కేంద్రంలో రజక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిహెచ్ రామచంద్రం మాట్లా డుతూ, చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో చేగుంట మండల రజక సంఘం అధ్యక్షులు సిహెచ్ రామచ ంద్రం, ఉపాధ్యక్షులు జయశంకర్, కార్యదర్శి రవి, సిహెచ్ అశోక్, ప్రచార కార్యదర్శి సిహెచ్ రామస్వామి, వడియారం అధ్యక్షులు లింగం, రెడ్డిపల్లి అధ్యక్షులు శ్రీశైలం, రుక్మా పూర్ అధ్యక్షులు ఆంజనేయులు, వివిధ గ్రామాల రజక సంఘ సభ్యులు పాండు, కుమార్, నరసింహులు, కుమార్, ఆర్. యాదగిరి, సిద్దిరాములు, సిహెచ్ ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అసమర్థ పాలనతో రైతులకు

తీవ్ర నష్టం పువ్వాడ అజయ్ కుమార్



కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్రంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారి పరిస్థితి ఆందోళనకరంగా మారిందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో నెలకొంటున్న కరువు పరి స్థితులు, సాగునీరు, విద్యుత్ కొరతతో అన్న దాతల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంపై గత తొమ్మిది నెలలుగా ప్రపంచ వాతావరణ నిపు ణులు హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.
ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ప్పటికీ రైతులకు సాగునీరు, విద్యుత్ అంది ంచడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులకు అవసరమైన నీరు, విద్యుత్ అం దించలేని పరిస్థితి నెలకొనడం ప్రభుత్వ పని తీరుకు నిద ర్శనమని వ్యాఖ్యానించారు. రైతుల సమ స్యలపై తక్షణమే స్పందించి, సాగునీరు, విద్యు త్ సరఫరాను మెరుగుపరిచేం దుకు ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను నిర్ల క్ష్యం చేస్తూ ఇదే వైఖరిని కొనసాగిస్తే ప్రజా గ్రహాన్ని ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.

మడ్చెటిపల్లిలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



● దుర్గామాత సన్నిధిలో శివాజీ యువసేన ఆధ్వర్యంలో అన్నదానం

పెద్ద శంకరంపేట్ , అక్టోబర్ 13
(మెదక్ టుడే న్యూస్):

మెదక్ జిల్లా మడ్చెటిపల్లి గ్రామంలో దుర్గా మాత సన్నిధిలో శివాజీ యువసేన ఆధ్వర్య ంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. దుర్గామాతను దర్శించుకు నేందుకు వచ్చిన భక్తులకు యువసేన సభ్యు లు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన యువ కులు ఉత్సాహంగా పాల్గొని భక్తులకు అన్న ప్రసాదం అందించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహి ంచిన ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామ స్తులు, మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.దుర్గామాత ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని, గ్రామంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరి యాలని భక్తులు ఆకాంక్షించారు. సేవాభావ ంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన శివాజీ యువసేన సభ్యులను గ్రామస్తులు అభినందించారు.అన్నదానం మహాదానం అనే నినాదంతో భక్తులకు అన్నప్రసాదం అం దించడం ద్వారా శివాజీ యువసేన సభ్యులు సేవాభావాన్ని చాటుకున్నారు.


మహిళల్లో అధికమవుతున్న ఆటో ఇమ్యూన్

వ్యాధుల సమస్య.. జాగ్రత్తలు తప్పనిసరి

ప్రపంచవ్యాప్తంగా ఆటో ఇమ్యూన్ వ్యాధులతో బాధపడుతున్న వారిలో దాదాపు 80 శాతం మంది మహిళలే ఉన్నారు. అయితే ఈ వ్యాధుల ప్రారంభ లక్షణాలను చాలామంది సాధారణ సమస్యలుగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. నిరంతర అలసట, కీళ్ల నొప్పు లు, జుట్టు రాలడం, చర్మంపై దద్దుర్లు, జ్వరం, ఏకాగ్రత తగ్గడం వంటి లక్షణాలను ఒత్తిడి, నిద్రలేమి లేదా హార్మోన్ల మార్పుల కారణంగా భావిస్తుంటారు. కానీ కొన్నిసార్లు ఇవి శరీరంలో మరింత తీవ్రమైన సమస్యకు సంకేతాలు అవుతాయి. ఆటో ఇమ్యూన్ వ్యాధులు అంటే మన శరీరాన్ని ఇన్ఫెక్షన్ల నుంచి రక్షించాల్సిన రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఆరోగ్యంగా ఉన్న మన శరీర కణజాలాలపైనే దాడి చేయడం వల్ల ఏర్పడే వ్యాధులు. లూపస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, మల్టిపుల్ స్క్లెరోసిస్, సోరియాసిస్, హషిమో టో థైరాయిడైటిస్, షోగ్రెన్ సిండ్రోమ్ వంటి 80కి పైగా స్వయం ప్రతిరక్షక వ్యాధులను గుర్తించారు. మహిళల్లో ఈ వ్యాధులు ఎందుకు ఎక్కువగా కనిపిస్తున్నా యనే అం శంపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. జన్యుపరమైన అంశాలు, హార్మోన్ల ప్రభావం, పర్యావరణ పరిస్థితులు కలిసి ఈ వ్యాధుల ముప్పును పెంచుతాయని పరిశోధకులు భావిస్తున్నారు. పురుషులతో పోలిస్తే మహిళ ల్లో రోగనిరోధక వ్యవస్థ స్పందన బలంగా ఉండడం ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ కల్పిస్తుంది. అయితే కొన్ని సందర్భాల్లో ఇదే స్పందన శరీరంలోని ఆరోగ్యకరమైన కణజాలాలపై దాడికి దారితీస్తుంది.

హార్మోన్లలో వచ్చే మార్పులు కీలకం..

మహిళల్లో హార్మోన్లలో వచ్చే మార్పులు కూడా ఈ వ్యాధుల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించే అవకాశం ఉంది. అందుకే అనేక ఆటో ఇమ్యూన్ వ్యాధులు మహిళల పునరుత్పత్తి వయసులో బయటపడుతుంటాయి. అయితే వీటి వెనుక ఉన్న అన్ని కారణాలు ఇంకా పూర్తిగా తెలియలేదు. నిరంతర అలసట, వాపుతో కూడిన కీళ్ల నొప్పులు, పదేపదే నోట ిపూతలు రావడం, కారణం తెలియని జ్వరం, చర్మంపై దద్దుర్లు, జుట్టు అధికంగా రాలడం, జీర్ణ సంబంధిత సమస్యలు, ఏకాగ్రత లోపించడం వంటి లక్షణాలు కనిపిస్తే వాటిని గమనించాలి. ఈ లక్షణాలు కనిపించినంత మాత్రాన ఆటో ఇమ్యూన్ వ్యాధి ఉన్నట్లు నిర్ధా రించలేం. అయితే అవి ఎక్కువకాలం కొన సాగినా, తరచూ తిరిగి వచ్చినా లేదా రోజు వారీ పనులకు ఆటంకం కలిగించినా వైద్యు లను సంప్రదించాలి. ఈ వ్యాధుల ప్రారంభ లక్షణాలు సాధారణ సమస్యలను పోలి ఉండడంతో నిర్ధారణకు కొన్నిసార్లు సమయం పడుతుంది. చాలామంది మహిళలు అసౌ కర్యాన్ని భరిస్తూ తమ పనులను కొనసా గిస్తుంటారు. కానీ లక్షణాలను భరిస్తూ ఉం డడమే ఆరోగ్యంగా ఉన్నట్లు కాదు. శరీరంలో



వస్తున్న మార్పులను గుర్తించి వైద్యుల దృష్టికి తీసుకెళ్లడం అవసరం.రక్తపరీక్షలు లేవు..

ఆటో ఇమ్యూన్ వ్యాధులను గుర్తించేందుకు అందరికీ వర్తించే ఒకే రక్తపరీక్ష లేదు. వైద్యు లు రోగి లక్షణాలు, వ్యక్తిగత ఆరోగ్య చరిత్ర, కుటుంబంలో ఇలాంటి వ్యాధులు ఉన్నాయా అనే వివరాలు, శారీరక పరీక్షల ఫలితాలను పరిశీలిస్తారు. అవసరాన్ని బట్టి రక్తపరీక్షలు, స్కానింగ్ వంటి పరీక్షలు లేదా ఇతర నిర్ధారణ పరీక్షలు చేస్తారు. ఏ లక్షణం ఎప్పుడు మొదలైంది, ఎంతకాలం కొనసాగుతోంది, ఎంత తరచూ తిరిగి వస్తోంది అనే వివరాలను నమోదు చేసుకోవడం ఉపయోగకరంగా ఉం టుంది. వ్యాధిని వీలైనంత త్వరగా గుర్తిస్తే తగిన చికిత్స, నిరంతర పర్యవేక్షణ ప్రారం భించవచ్చు. వ్యాధిని అదుపులో ఉంచకపోతే కొన్ని సందర్భాల్లో దీర్ఘకాలిక వాపు శరీరంలోని అవయవాలను ప్రభావితం చేసి శాశ్వత నష్టానికి దారితీస్తుంది. అవసరమైతే రుమటాలజీ, హార్మోన్ల సమస్యలు, చర్మవ్యా ధులు, జీర్ణవ్యవస్థ లేదా నాడీ సంబంధిత సమస్యల్లో నిపుణుల సలహా తీసుకోవచ్చు. తమ సమస్యలను వైద్యులు పట్టించుకోవడం లేదని భావించినప్పుడు మరో వైద్యుడి అభిప్రా యం తీసుకోవడం కూడా సమంజసమే. పదేపదే లక్షణాలు వస్తున్నా వాటిని ఒత్తిడి లేదా హార్మోన్ల మార్పులకే ఆపాదించి వది లేయకూడదు.

జీవనశైలి ఒకటే ఉండదు..

ఆటో ఇమ్యూన్ వ్యాధులన్నింటికీ సరిపోయే ఒకే ఆహార నియమం లేదా జీవనశైలి విధా నం లేదు. అలాగే జీవనశైలిలో మార్పులు వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కావు. అయి నప్పటికీ సమతుల ఆహారం తీసుకోవడం, ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా క్రమం తప్ప కుండా శారీరక చలనం కలిగి ఉండడం, తగినంత నిద్రపోవడం, ఒత్తిడిని నియంత్రిం చుకునే మార్గాలను అనుసరించడం మొత్తం ఆరోగ్యానికి తోడ్పడతాయి. త్వరగా నయం చేస్తాయనే ప్రచారాలతో ఆకర్షించే నిరూపితం కాని చికిత్సల వెనుక పడకుండా, వైద్యుల సూచనలను పాటిస్తూ వ్యాధిని నియం తించు కోవడంపై దృష్టి పెట్టాలి. మహిళలు ఎదు ర్కొనే సవాలు వ్యాధితో పోరాడడమే కాదు, తమ శరీరంలో ఏదో మార్పు జరు గుతోందనే విషయాన్ని ఇతరులకు అర్థమ య్యేలా చెప్పడం కూడా.

భారతీయుల్లో పెరుగుతున్న దృష్టి లోపం సమస్య

జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు..

చాలామంది కళ్లలో ఏదైనా సమస్య వచ్చినప్పుడే వాటి ఆరోగ్యం గురించి ఆలో చిస్తారు. అయితే అప్పటికే కొన్ని వ్యాధుల కారణంగా కోల్పోయిన చూపును తిరిగి పొందడం సాధ్యం కాదు. అందుకే ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా కళ్ల ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవడం అవసరం. 2026 సంవత్సరానికి ఈ దినోత్సవం నినాదం మీ కళ్లను ప్రేమించండి. ప్రతి ఒక్కరికీ అందుబాటులో, సరసమైన ఖర్చుతో కంటి వైద్యం అందించాలనే లక్ష్యంతో వ్యక్తిగత అనుభవాలు, సమాజ భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. దేశంలో 50 ఏళ్లు పైబడిన వారిలో నమోదైన అంధత్వ కేసుల్లో దాదాపు 93 శాతం నివారించగలిగినవేనని గత జాతీయ సర్వే వెల్లడించింది. వీటిలో ప్రతి మూడు కేసుల్లో సుమారు రెండు కంటిశుక్లం కారణంగా ఏర్పడినవే. అంటే సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం, చికిత్స పొందడం ద్వారా అనేక సందర్భాల్లో చూపు కోల్పోకుండా నివారించవచ్చు. చిన్నత నం నుంచే కళ్ల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ముఖ్యం. ముఖ్యంగా భారతీయ పిల్లల్లో సమీప దృష్టి లోపం పెరుగుతోంద్.

సహజ వెలుతురులో గడపాలి..

కంటిగుడ్డు సాధారణం కంటే ఎక్కువగా పొడ వుగా పెరగడం వల్ల దూరంలోని వస్తువులు స్పష్టంగా కనిపించవు. ఎక్కువసేపు దగ్గరగా పుస్తకాలు చదవడం, తెరలను చూడడం, బయట వెలుతురులో గడిపే సమయం తగ్గడం వంటి అంశాలు దీనికి కారణ మవుతాయి. పిల్లలు రోజుకు సుమారు రెండు గంటలు బయట సహజ వెలుతురులో గడపడం సమీప దృష్టి లోపం వచ్చే ప్రమా దాన్ని తగ్గిస్తుందని పరిశోధనలు సూచిసు న్నాయి. చదువుతున్నప్పుడు ప్రతి 20 నిమి షాలకు ఒకసారి, సుమారు ఆరు మీటర్ల దూరంలోని వస్తువును 20 సెకన్లపాటు చూడాలి. దీన్నే 20-20-20 నియమం అంటారు. పిల్లలు కళ్లు చికిలించడం, టీవీకి దగ్గరగా కూర్చోవడం, తలను ఒకవైపు వంచి



చూడడం వంటి లక్షణాలు చూపిస్తే కంటి పరీక్ష చేయించాలి. పాఠశాలలో చేరే ముందే పిల్లలకు కంటి పరీక్ష చేయించడం మంచిది. చిన్నతనంలో గుర్తిస్తే కొన్ని చూపు సమస్యలకు మెరుగైన చికిత్స అందించే అవకాశం ఉంటుంది.

డిజిటల్ తెరలతో కళ్లపై ఒత్తిడి..

20 నుంచి 30 ఏళ్ల వయసులో ఎక్కువసేపు కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు చూడడం వల్ల కళ్లపై ఒత్తిడి పెరుగుతుంది. తెరలను చూస్తున్నప్పుడు కనురెప్పలు ఆర్పే వేగం తగ్గి, కళ్లపై ఉండే తేమ పొర త్వరగా ఆరిపోతుంది. దీంతో కళ్లలో మంట, పొడిబారడం, అలసట వంటి సమస్యలు వస్తాయి. కావాలని తరచూ కనురెప్పలు ఆర్పడం, తెరను కంటి స్థాయి కంటే కొద్దిగా దిగువన ఉంచడం, మధ్యమ ధ్యలో విరామం తీసుకోవడం ఉపశమనం కలిగిస్తాయి. నీలి వెలుతురును అడ్డుకునే కళ ్లద్దాలు కంటి ఒత్తిడిని తగ్గించడంలో పెద్దగా ప్రయోజనం చూపుతాయని ఆధారాలు లేవు. దృష్టి లోపం లేదా కళ్లను కేంద్రీకరించడంలో సమస్య ఉన్నవారికి సరైన కళ్లద్దాలు అవసరమవుతాయి. కళ్ల ఎరుపును తాత్కా లికంగా తగ్గించే చుక్కలను తరచూ వాడితే సమస్య మళ్లీ పెరుగుతుంది. కళ్ల పొడిబారడాన్ని తగ్గించేందుకు వైద్యుల సూచనతో సంరక్షక రసాయనాలు లేని కంటి తేమ చుక్కలను వాడవచ్చు. నేత్ర వైద్యుడి సూచన లేకుండా స్టెరాయిడ్ కంటి చుక్కలను వాడకూడదు. వీటిని తప్పుగా ఉపయోగిస్తే కంటిలో ఒత్తిడి పెరిగి గ్లాకోమా లేదా కంటిశు క్లం వచ్చే ప్రమాదం ఉంటుంది.

ఈ వయస్సు దాటితే కళ్లద్దాలు అవసరం..

40 నుంచి 50 ఏళ్ల వయసులో చాలామందికి దగ్గరగా చదవడానికి కళ్లద్దాలు అవసరమవు తాయి. అయితే ఈ వయసులో గ్లాకోమా వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. ప్రారం భ దశలో ఈ వ్యాధి నొప్పి లేకుండా, చూపు మసకబారకుండా ఉంటుంది. మొదట పక్క చూపు దెబ్బతింటుంది. సమస్య గుర్తించే సమ యానికి కొంత నష్టం శాశ్వతంగా మారుతుంది. అందువల్ల 40 ఏళ్లు వచ్చిన తర్వాత సమగ్ర కంటి పరీక్ష చేయించుకో వాలి. మధుమేహం, కుటుంబంలో గ్లాకోమా చరిత్ర, తీవ్రమైన సమీప దృష్టి లోపం లేదా దీర్ఘకాలంగా స్టెరాయిడ్లు వాడే అలవాటు ఉంటే ముందుగానే పరీక్షలు అవసరం. కంటిలో ఒత్తిడి కొలవడం మాత్రమే సరి పోదు. కంటి నాడిని పరిశీలించడం, అవస రమైనప్పుడు దృశ్య క్షేత్ర పరీక్షలు చేయడం కూడా ముఖ్యం.

మధుమేహం ఉంటే జాగ్రత్త..

మధుమేహం ఉన్నవారు కంటి పరీక్షలను వాయిదా వేయకూడదు. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండడం వల్ల కంటి వెనుక భాగంలోని రెటీనాలోని రక్తనాళాలు దెబ్బతినే పరిస్థితిని డయాబెటిక్ రెటినోపతి అంటారు. చూపు మసకబారే వరకు వేచి ఉండకుండా, టైప్-2 మధుమేహం ఉన్నవారు వ్యాధి నిర్ధారణ జరిగినప్పటి నుంచే ఏటా కంటిలోని రెటీనాను పరీక్షించుకోవాలి. 60 ఏళ్లు దాటినవారిలో కంటిశుక్లం, వయ సుతో సంబంధం ఉన్న మాక్యులర్ డీజనే ఎషన్, గ్లాకోమా వంటి సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం. కంటిశుక్లం వల్ల కంటి కటకం మసకబారుతుంది. రాత్రిపూట దీపాల చుట్టూ కాంతి వలయాలు కనిపించడం, రంగులు వెలిసినట్లు అనిపించడం, కళ్లద్దాల పవర్ తరచూ మారడం దీని లక్షణాలుగా ఉం టాయి. అయితే సరైన సమయంలో శస్త్ర చికిత్స చేయించుకుంటే చాలామందిలో చూపు మెరుగుపడుతుంది. వయసుతో వచ్చే మాక్యులర్ డీజనరేషన్ వల్ల చదవడానికి, ముఖాలను గుర్తించడానికి ఉపయోగపడే కేంద్ర చూపు దెబ్బతింటుంది. నేరుగా ఉన్న గీతలు వంకరగా కనిపించడం దీని ప్రారంభ హెచ్చరిక.

కళ్లలో మార్పులు వస్తున్నాయా..

ఒక్కో కన్ను మూసి విడిగా చూసుకుంటూ మార్పులను గమనించుకోవాలి. అయితే ఇంట్లో చేసుకునే పరీక్షలు వైద్య పరీక్షలకు ప్రత్యామ్నాయం కావు. ధూమపానం ఈ వ్యాధికి మార్చగలిగే ముఖ్యమైన ప్రమాద కారకం కాబట్టి దానిని మానేయడం అవ సరం. కొన్ని ప్రత్యేక విటమిన్ పదార్థాలు కొందరికి ప్రయోజనం కలిగిస్తాయి. అయితే వాటిని వైద్యుల సూచనతోనే తీసుకోవాలి. 60 ఏళ్లు దాటినవారు, ముఖ్యంగా మధుమేహం లేదా ఇతర కంటి వ్యాధులు ఉన్నవారు, ఏటా నేత్ర వైద్యుడిని సంప్రదించాలి. ఈ పరీక్షల్లో కంటి ఒత్తిడి, కంటి నాడి, కంటి వెనుక భాగంలోని రెటీనా పరిశీలన ఉండాలి. రక్త పోటు, రక్తంలో చక్కెరను అదుపులో ఉంచుకో వడంతోపాటు బయటకు వెళ్లినప్పుడు అతినీలలోహిత కిరణాలను అడ్డుకునే కళ్లద్దా లు ధరించడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది.

ఈ లక్షణాలు ఉంటే చికిత్స అవసరం..

కళ్ల పొడిబారడం, అలర్జీలు, గాయాలు వంటి సమస్యలు ఏ వయసులోనైనా వచ్చే అవకాశం ఉంది. కళ్లలో ఇసుక ఉన్నట్లు అనిపించడం, మంట వంటి సమస్యలు నిరంతరం ఉంటే వైద్యులను సంప్రదించాలి. గోరువెచ్చని కాపడం పెట్టడం, కనురెప్పలను మృదువుగా శుభ్రం చేయడం, గదిలో తేమ ఉండేలా చూడడం, తెరలను చూసేటప్పుడు విరామాలు తీసుకోవడం కొంత ఉపశమనం కలిగిస్తుంది. అలర్జీ వల్ల కళ్లలో దురద వచ్చినప్పుడు వాటిని గట్టిగా రుద్దకూడదు. అలా చేయడం వల్ల కార్నియా దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. పిల్లలను ప్రతిరోజూ బయట సహజ వెలుతురులో గడిపేలా ప్రోత్సహించాలి. ఏటా వైద్యుడిని సంప్రదించాలి.

దిల్లీ వదిలి వెళ్లొద్దు - టీ కాంగ్రెస్ నేతలకు రేవంత్ రెడ్డి ఆదేశాలు

హైదరాబాద్ దేశంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ రాజకీయంగా పెను దుమారం రేపుతున్నవేళ, దిల్లీ ఆందోళనల్లో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిరసనల తర్వాత దిల్లీలోనే ఉండాలని ఏఐసీసీ, సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ ఆదేశాలతో రాష్ట్ర నాయకత్వం అక్కడే ఉంది. దీంతో ఈ ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేసే దిశగా ఇండియా కూటమి అడుగులు వేస్తోందన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్ గౌడ్?తో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నేతలు పెద్ద సంఖ్యలో దిల్లీకి తరలివెళ్లారు. ఆందోళనలు మరికొన్ని రోజులు జరిగే అవకాశం ఉన్న కారణంగా వెళ్లిన వారంతా అక్కడే ఉండాలని సీఎం, పీసీసీ చీఫ్ ఆదేశించారు. మరోవైపు సోమవారం



నిర్వహించిన ఇండియా కూటమి ర్యాలీలో లాఠీఛార్జ్, తొక్కిసలాట చోటు చేసుకుంది. పలువురు తెలంగాణ రాష్ట్ర నేతలు కిందపడటంతో స్వల్ప గాయాలయ్యాయి.దిల్లీలో 'మార్చ్ ఫర్ డెమోక్రసీ' ర్యాలీలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు తరలివెళ్లారు. ర్యాలీకి ముందు తెలంగాణ భవన్‌లోని అంబేద్కర్ ఆడిటోరియంలో శ్రేణులకు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మరో స్వాతంత్ర్య పోరాటం స్థాయిలో ఉద్యమించాలని సూచించారు. అనంతరం ఇండీకూటమి నేతృత్వంలో ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి సహా మంత్రులు, ఎంపీలు, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.కట్టుదిట్టమైన 5 అంచెల భద్రత ఉన్నప్పటికీ ఇండియా కూటమి ఆధ్వర్యంలో కొనసాగిన నిరసన ప్రదర్శన రెండు పోలీసు బార్ఖండ్లను దాటుకుని ముందుకు వెళ్లింది. దీంతో అప్పటి వరకు ప్రశాంతంగా ఉన్న పోలీసులు ఒక్కసారిగా తమ లాఠీలకు పని చెప్పారు. దీంతో ఆందోళన చేస్తున్న ఇండియా కూటమి నాయకులు కార్యకర్తలు ఎక్కడికి అక్కడ పరుగులు తీయడం మొదలుపెట్టారు. దీంతో పలువురు కాంగ్రెస్ నాయకులు కింద పడడంతో వారిని తొక్కుకుంటూ వెళ్లారు. ఊపిరి ఆడని పరిస్థితుల్లో కొంతమందిని హుటాహుటిన ఆసుపత్రులకు తరలించారు. రాష్ట్రానికి చెందిన రహదారులు, భవనాల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ మల్‌రెడ్డి రామిరెడ్డి, మరో ఇద్దరు నాయకులు తోపులాటలో కింద పడ్డారు. వెంటనే అప్రమత్తం అయిన ఎన్ఎస్‌యూఐ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, కిందపడ్డ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులను పక్కకు తీసుకొచ్చారు.తాము మళ్లీ చెప్పేంత వరకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఎవరు కూడా హైదరాబాద్‌కు వెళ్లొద్దని సూచించారు.


రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారు

హైదరాబాద్, అక్టోబర్ 13:



తెలంగాణలో రైతులకు ప్రభుత్వం భరోసా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులను పంటలు వేసుకోవద్దని అంటున్నారని మండిపడ్డారు. రైతులకు కరెంటు, సాగు నీళ్లు ఇవ్వలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. తాగు నీరు ఇచ్చే పరిస్థితి రాష్ట్రంలో లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మెట్రో టెండర్లను రద్దు చేసిందన్నారు. కొత్తగా బుల్లెట్ ట్రైన్లు తీసుకువస్తామని అంటున్నారని.. బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్ ఖరారు కాలేదని కేంద్ర మంత్రి అశ్వని వైష్ణవ్ చెప్పారని తెలిపారు.అలైన్‌మెంట్ ఖరారు కాకుండా భూ సేకరణ చేస్తే చట్టవిరుద్ధమని కేంద్ర మంత్రి చెప్పారని సబిత తెలిపారు. ఏ ఉద్దేశంతో బహదూర్‌గూడ భూములను తీసుకున్నారని ప్రశ్నించారు. రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కుంటున్నారని ఆరోపించారు. కొండగల్ నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు.ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో నలుమూలలా వేల ఎకరాల భూములు తీసుకుంటున్నారని మాజీ మంత్రి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి భూదాహం ఎందుకు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. కొత్వాల్ గూడ నుంచి కొడంగల్‌కు కొత్త రోడ్డు ఎందుకు వేస్తున్నారని నిలదీశారు. భూములు అమ్మి పాలన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారని విమర్శించారు.

డీఎస్సీ-2008 నియామకాలపై తెలంగాణ హైకోర్టు తీర్పు



హైదరాబాద్, అక్టోబర్ 13: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ 2008 ఉద్యోగాల నియామకాలపై తెలంగాణ హైకోర్టు తీర్పును వెలువరించింది. జీవో నంబర్ 28ను ప్రభుత్వం సవరించిన విధానాన్ని తప్పుబడుతూ హైకోర్టులో డీఎస్సీ అభ్యర్థులు, బీఈడీ అభ్యర్థులు మూడు పిటిషన్‌లను దాఖలు చేశారు. వీటిపై సుదీర్ఘంగా విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం.. ఈ మూడు పిటిషన్లను డిస్మిస్ చేస్తూ తీర్పు ఇచ్చింది.2008 డిసెంబర్ నాటి అసలు నోటిఫికేషన్ ప్రకారమే ఖాజా-2008 ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని పలువురు ఉద్యోగులు కోర్టును ఆశ్రయించారు. మరోవైపు నోటిఫికేషన్ విడుదలైన తరువాత జీవో నంబర్ 28ను జారీ చేసి రూల్ 7కు ప్రొవిజన్ జోడించడం సరైంది కాదని బీఈడీ అభ్యర్థులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే తెలంగాణ, ఏపీ విడిపోయిన తర్వాత ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు నియామకాలను కొనసాగించాయని, ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్‌లు కూడా ఇచ్చాయని.. ఈ పరిస్థితుల్లో జీవో నంబర్ 28ను సవరించడం అంశంపై ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ.. మూడు రిట్ పిటిషన్లను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెల్లడించింది.

సైబర్ నేరగాళ్లే కొత్త ప్లాన్ - 'నో' అని రిప్లై ఇచ్చినా మీ బ్యాంకు ఖాతా ఖాళీ

హైదరాబాద్ : మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతున్నారు. రోజుకో కొత్త రీతిలో మోసాలకు పాల్పడుతున్నారు. ఓటీపీలు లేకుండా, లింకులను క్లిక్ చేయకుండానే ఖాతాలోని నగదును కాజేస్తున్నారు. నిరంతరం సైబర్ నేరగాళ్లపై నిఘా ఉంచినా, ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నా నేరగాళ్లు రోజుకో కొత్త మార్గంలో ప్రజల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు. విదేశీ నంబర్ల నుంచి వాట్సప్‌నకు మెసేజ్‌లు పంపి, బ్యాంకు ఖాతాలను ఖాళీచేస్తున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ హెచ్చరించారు. బాధితులు ఓటీపీలు షేర్? చేసినా, లింక్‌లను క్లిక్ చేసినా, సైబర్ నేరగాళ్ల నుంచి వాట్సప్? ద్వారా వచ్చిన మెసేజ్‌లకు కేవలం నో (చీశీ) అని సమాధానం ఇచ్చినా నష్టపోయే ప్రమాదం ఉందని అప్రమత్తం చేశారు.ఎలా మోసాలు చేస్తున్నారంటేగుర్తుతెలియని, అంతర్జాతీయ ఫోన్? నంబర్ల నుంచి బాధితుల వాట్సప్? నంబరుకు సందేశాలు పంపుతారు. మీ బ్యాంకు ఖాతా నుంచి కొంత సొమ్ము డెబిట్ అయిందని, నేరగాళ్లు నకిలీ మెసేజ్?లు పంపుతారు. వీటిని చూసి బాధితులు ఆందోళన చెందుతారు. ఈ పరిస్థితులను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటారు. 'ఈ



లావాదేవీని మీరు చేయకుంటే నో అని రిప్లై ఇవ్వండి' అని ఇంకో మెసేజ్ పెడతారు. నగదు కోల్పోయామనే బాధలో ఉన్న వ్యక్తులు, పూర్తి సమాచారం తెలుసుకోకుండా వెంటనే 'నో' అని రిప్లై ఇస్తున్నారు. దీంతో వెంటనే వారి ఖాతాలోని సొమ్మంతా క్షణాల్లో మాయమవుతోంది.'నో' అని పంపగానే లింక్‌యాక్టివేట్ఈ తరహా ఆన్‌లైన్ మోసాలను సాంకేతిక భాషలో 'ఆటో ఎగ్జిక్యూషన్ ఫైల్‌అటాక్' అంటారని సజ్జనార్? పేర్కొన్నారు. రెండోసారి పంపించే మెసేజ్‌లో పైకి కనిపించని (హిడెన్) లింక్స్ ఉంటాయని, వాటికి మాల్‌వేం స్క్రిప్ట్‌లు ఉంటాయన్నారు. మనం వాటికి సమాధానంగా 'నో' అని పంపిస్తే అవి యాక్టివేట్ అవుతాయని వివరించారు. ఆపై బాధితుల ఫోన్?ను నేరగాళ్లు సులువుగా హ్యాక్? చేస్తారని వెల్లడించారు. ఆపై బ్యాంకు ఖాతాలోని సొమ్మును సులువుగా కాజేస్తారని పేర్కొన్నారు."తెలియని నంబర్ల నుంచి బ్యాంకు ఖాతా సొమ్ము డెబిట్ అయ్యిందంటూ సందేశం పంపుతారు. ఒక వేళ మీరు కాకపోతే 'నో' అని రిప్లై ఇవ్వమంటారు. కంగారులో 'నో' అని రిప్లై ఇస్తే ఫోన్ హ్యాక్ చేస్తారు. ఆపై బ్యాంకు ఖాతాలోని సొమ్మును ఖాళీ చేస్తారు. ఇలాంటి సందేశాలకు రిప్లై ఇవ్వొద్దు. ఆ నంబర్లను బ్లాక్ చేయాలి" - వీసీ సజ్జనర్, హైదరాబాద్ సీపీ'ఎస్, నో' సందేశాలు పంపితో బ్లాక్ చేయండిఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని తెలియని ఫోన్ నంబర్ల నుంచి బ్యాంకులకు సంబంధించిన లావాదేవీల పేరిట సందేశాలు వస్తే అవి సైబర్ నేరగాళ్లకు సంబంధించినవి కావొచ్చని సీపీ అన్నారు. వీటికి స్పందించకపోవడమే మేలని సూచించారు. 'ఎస్, నో' వంటి పదాలను పంపే సంబంధిత నంబర్లను బ్లాక్ చేయాలని చెప్పారు. అనుమానం ఉంటే అధికారిక కస్టమర్ కేర్ నంబరుకు ఫోన్ చేసి పూర్తి వివరాలను నిర్ధారించుకోవాలన్నారు. మోసపోయినట్టు గుర్తిస్తే 1930 నంబరుకు కాల్? చేయాలని లేదా ఎఎవతీఎతీఅఎవ.స్రశీజ.అఅ లో గంట వ్యవధిలోపు ఫిర్యాదు చేయాలని వివరించారు.

మరో రెండు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు

హైదరాబాద్:తెలంగాణలో ఈనెల 15 నుంచి 18 తేదీల మధ్యలో పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ పేర్కొంది. ఉమ్మడి ఖమ్మం, నల్గొండ, హైదరాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు పడనున్నట్లు వెల్లడించింది. దేశంలోకి ఈశాన్య రుతుపవనాలు ప్రవేశించేందుకు వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. కోస్తాంధ్ర, రాయలసీమలో కూడా వర్షాలు కురిసే అవకాశమున్నట్లు స్పష్టం చేసింది.అత్యంత పొదుపుగా వాడుకోండిఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర పరిస్థితులు నెలకొన్నందున జల, ఇంధన వనరులను అత్యంత పొదుపుగా వాడుకోవాలని రైతులకు ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎల్?నినో నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, సీఎస్ సంజయ్ జాజు రైతులు, కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతోమంచి నీటి ఎద్దడి, ఆహార ధాన్యాలు, పశువులకు దాణా కొరత ఎదుర్కోవడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. యాసంగిలో వరి, పత్తి పంటలకు దూరంగా ఉండాలని ఆరుతడి, తక్కువ సమయంలో పండే పంటలు పండించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను కోరారు.20 శాతం లోటు వర్షపాతంగత వర్షాకాలంతో పోల్చితే ఈసారి సుమారు 20 శాతం లోటు వర్షపాతం



నమోదైందని సీఎస్ సంజయ్ జాజు వెల్లడించారు. కృష్ణా బేసిన్?లో 270 టీఎంసీల్లో కేవలం 80 టీఎంసీలు గోదావరి బేసిన్‌లో 150 టీఎంసీల్లో 100 టీఎంసీలే వచ్చాయన్నారు. వ్యవసాయానికి నీరిచ్చే పరిస్థితి లేదని రానున్న 10 నెలలు తాగునీటి సరఫరాకే ప్రాధాన్యమిస్తామన్నారు.విద్యుత్ కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ దేశంలో ఎక్కడా అందుబాటులో లేదని రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక సీఎస్ నవీన్ మిత్తల్ పేర్కొన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం 25 శాతం విద్యుత్ ఉత్పత్తి మాత్రమే జరుగుతోందన్నారు. మరోవైపు రికార్డు స్థాయిలో విద్యుత్ వినియోగం పెరుగుతోందన్నారు.

తెలంగాణకు కేంద్రం గుడ్ న్యూస్.. డబుల్ డెక్కర్ కారిడార్‌కు ఆమోదం



ఢిల్లీ, అక్టోబరు 13 :

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి (మంగళవారం) ఢిల్లీలో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. తెలంగాణలో కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులపై మాట్లాడారు. ఎల్బీనగర్ - హయత్ నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు కేంద్రమంత్రి ఆమోదం తెలిపారు. కృష్ణా నదిపై ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన శంకుస్థాపన ప్రతిపాదనకు కేంద్రమంత్రి ఆమోదం తెలిపారు.ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతో చీఎ 167ఎపై తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ వరకు అనుసంధానం జరిగితే, రవాణా వ్యవస్థ, పర్యాటకం మెరుగుపడనుందని కోమటిరెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ - శ్రీశైలం చీఎ 765పై ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడంపై సూతన డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులకు కేంద్రమంత్రి ఆదేశించారు. పర్వతమాల పథకం ద్వారా తెలంగాణకు 5 రోప్‌వేలకు నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు.హైదరాబాద్ - అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవేపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. సేతు బంధన్ పథకం ద్వారా 3 ఆర్ఓబీలకు నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. తెలంగాణలో 34 పనులకు సీఆర్ఐఎఫ్ నిధులను మంజూరు చేయాలని కోమటిరెడ్డి కోరగా కేంద్ర అధికారులను నితిన్ గడ్కరీ ఆదేశించారు. పుల్లూరు - అలంపూర్ - జట్రపోలు - పెంట్లవెల్లి - కొల్లాపూర్ - లింగాల - అచ్చంపేట - డిండి - దేవరకొండ - మల్లేపల్లి - నల్గొండ రాష్ట్ర హైవేలను జాతీయ హైవేలుగా మార్చాలని కోమటిరెడ్డి కోరడంతో సానుకూలంగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు.

పత్తి ధర పైపైకి..కేసముద్రంలో క్వింటాకు గరిష్ఠంగా రూ.9,111

కేసముద్రం(మహబూబాబాద్):



పత్తి సీజన్ ఆరంభంలోనే ధరలు ఎగబాకుతున్నాయి. కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో సోమవారం పత్తి గరిష్ఠంగా క్వింటాకు రూ.9111 ధర నమోదు కావ డం విశేషం. ఈ మార్కెట్‌కు 30 మంది రైతులు 75 బస్తాల్లో పత్తి తీసుకురాగా ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్(ఈ-నామ్) విధానంలోని 'ఈ-వేలం'లో పత్తి క్వింటాకు గరిష్ఠంగా రూ.9111, కనిష్ఠంగా రూ.5611, సగటున రూ.9011 ధరల చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. మార్కెట్‌కు గత వారం రోజులుగా పత్తి రాబడు లు స్వల్పంగా పెరుగుతున్నాయి.ఈనెల ఆరంభం నుంచి నిన్నటి వరకు పత్తి సగటు ధర రూ.8200 నుంచి రూ.8700 మధ్యనే ఉండ గా.. తాజాగా రూ.9011 నమోదు కావడం గమనార్హం. గతేడాది ఇదే సమయంలో పత్తి రూ.7400 నుంచి రూ.7600 మధ్యనే ఉండగా ఆ సమయంలో భారత పత్తి సంస్థ(సీసీఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ కనీస మద్దతు ధర(ఎంఎస్పీ) రూ.8110తో రైతుల పత్తిని కొనుగోలు చేశారు.ఉండడంతో సీసీఐ కొనుగోళ్లు ఈసారి ఉండే అవకాశం కనిపించడంలేదు.

రైతు డిస్కమ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం జీవో 17 జారీ

హైదరాబాద్ :తెలంగాణలో రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కమ్' ఏర్పాటు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 17పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను దూరం చేసే కుట్ర అని ఆయన ఆరోపించారు. ఈ జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్, ఇతర రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాలు, విద్యుత్ రంగ నిపుణులు, రైతుల అభ్యంతరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని హరీశ్ విమర్శించారు. "రైతు డిస్కమ్ ఏర్పాటు జీవో జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, దుర్మార్గ వైఖరికి నిదర్శనం. ఉచిత విద్యుత్ సరఫరాకు పాతరేసి, అన్నదాత మెడకు ఊరేసేందుకేనా ఈ కుట్ర?" అని హరీశ్ రావు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ



జీవో ప్రకారం 30,60,861 వ్యవసాయ కనెక్షన్లు, 512 ఎత్తిపోతల పథకాలతో పాటు నవీజొూదీ, మిషన్ భగీరథ కనెక్షన్లు కలిపి మొత్తం 30,62,853 కనెక్షన్లను కొత్త డిస్కమ్‌కు బదిలీ చేస్తున్నారని హరీశ్ రావు తెలిపారు. ఇంత పెద్ద వ్యవస్థను కేవలం 2,000 మంది సిబ్బందితో ఎలా నిర్వహిస్తారని ఆయన ప్రశ్నించారు.కొత్త డిస్కమ్‌కు కేవలం 25 శాతం థర్మల్ విద్యుత్‌ను కేటాయించి, 58 శాతం సౌర, మిగిలింది జల విద్యుత్‌పై ఆధారపడటం అవివేకమన్నారు. సౌర విద్యుత్ పగలు మాత్రమే అందుబాటులో ఉంటుందని, జల విద్యుత్ ఏడాదిలో మూడు, నాలుగు నెలలే లభిస్తుందని గుర్తుచేశారు. ఈ పరిస్థితుల్లో రైతులకు 24 గంటల నిరంతర ఉచిత విద్యుత్ ఎలా సాధ్యమవుతుందని సందేహం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడే సంస్థపై అప్పులు, బకాయిల భారం మోపడంపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం కొత్త సంస్థలను ఏర్పాటు చేస్తే రైతుల కరెంట్ కష్టాలు తీరవని, వెంటనే జీవో 17ను వెనక్కి తీసుకుని, ఉచిత విద్యుత్ కొనసాగింపుపై రాతపూర్వక హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

మెదక్ టుడే దిన పత్రిక

బుధవారం, అక్టోబర్ 14, 2026

మెరికల్లాంటి కొత్త నాయకత్వం తయారు చేస్తా: విజయసాయి రెడ్డి



విశాఖపట్నం, అక్టోబరు 13 :
నూతన పార్టీ ఏర్పాటుపై మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి కీలక ప్రకటన చేశారు. విజయదశమి నాడు కొత్త పార్టీ వివరాలను వెల్లడిస్తానని అన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్టు పెట్టారు. తన పార్టీ పేరు, జెండా, అజెండా ఈ పవిత్ర దసరా పర్వదినాల్లో సిద్ధం అవుతున్నాయని స్పష్టం చేశారు. విజయదశమికి కొత్త పార్టీ ప్రకటిస్తానని పేర్కొన్నారు.తాను పార్టీ పెడుతున్నానని తెలిసి కొంతమంది తనపై విమర్శలు చేస్తున్నారని విజయసాయి రెడ్డి అన్నారు. వారు తనపై చేస్తున్న చౌకబారు ప్రచారాలకు ఎలాంటి విలువ ఉండదని చెప్పుకొచ్చారు. ఏపీలో రెండు కుటుంబ పార్టీలమీద తిరుగుబాటుగా, ప్రతి ఒక్క నియోజకవర్గంలోనూ మెరికల్లాంటి నాయకత్వం తయారు చేస్తానని తెలిపారు. మరోసారి చెబుతున్నా... బాల్‌ఠాక్రే పాత్ర అని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు.

ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేశాం: పవన్ కల్యాణ్

నెల్లూరు జిల్లా, అక్టోబరు 13
నెల్లూరు జిల్లాలోని ఆత్మకూరు బైపాస్ రోడ్డుకు వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేశామని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ (గ్రుఘుఅ ఖ్ఘుశ్రీఘ్ఘుఅ) వ్యాఖ్యానించారు. ఆత్మకూరులో నూతన బైపాస్ రోడ్డును వర్చువల్‌గా పవన్ కల్యాణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. రూ.8.91 లక్షల వ్యయంతో నిర్మించిన నాలుగు లైన్ల రహదారితో పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నామని వెల్లడించారు.మంత్రి ఆనం చొరవతో ఈ బైపాస్ రోడ్డు అభివృద్ధి చెందింది.. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతో ఈ బైపాస్ రోడ్డు అభివృద్ధి చెందిందని పవన్ కల్యాణ్ తెలిపారు. ముంబై జాతీయ రహదారి



నుంచి ఆత్మకూరు పట్టణానికి బైపాస్ రోడ్డును అనుసంధానం చేస్తున్నామని వివరించారు. రెండున్నర కిలోమీటర్ల మేర బైపాస్ రహదారిని నిర్మిస్తున్నామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

నెల్లూరు నగరాన్ని అత్యంత సుందరంగా మారుస్తాం: కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి
నెల్లూరు నగరాన్ని అత్యంత సుందరంగా మార్చాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వ్యాఖ్యానించారు. మినీబైపాస్ రోడ్డులో ఐకానిక్ జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడారు. నుడా ఆధ్వర్యంలో 105 అడుగుల ఎత్తుండే అతిపొడవైన స్థంభంపై జాతీయ జెండాను ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడమే తమ లక్ష్యమని కోటంరెడ్డి చెప్పారు. స్వాతంత్ర సమరయోధులు, దండి పోరాట యాత్రల చిత్రాలు ఏర్పాటు చేస్తామని వెల్లడించానెల్లూరు నగరాన్ని అత్యంత సుందరంగా రు. నెల్లూరుకు మహానగరాల నుంచి యాత్రి కులు వచ్చేంతగా సుందరంగా తీర్చిదిద్దుతు న్నామని తెలిపారు. 'ఐ లవ్ నెల్లూరు'.. అనే నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తామని కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.

అమరావతిలో మరో కీలక అడుగు – క్వాంటమ్ వ్యాలీ ట్విన్ టవర్స్‌కు శంకుస్థాపన

అమరావతి: అమరావతి క్వాంటం వ్యాలీ ట్విన్ టవర్స్ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ శంకుస్థాపన చేశారు. అత్యాధునిక క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా రూపుదిద్దుకోనున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ద్వారా రాజధాని ప్రాంతంలో సుమారు 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం అని స్పష్టం చేశారు.గ్లోబల్ టెక్ హబ్‌గా మరో అడుగు : అమరావతిని గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చే దిశగా మరో భారీ అడుగు వేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో సాంకేతిక విప్లవానికి నాంది పలుకుతూ 'క్వాంటం వ్యాలీ' ప్రాజెక్టులో అత్యంత కీలకమైన ఘట్టం ఆవిష్కృతమైంది. ఉద్దండరాయునిపాలెంలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకుంటున్న క్వాంటం వ్యాలీ 11 ఎకరాల స్థలంలో నిర్మించనున్న ఐకానిక్ ట్విన్ టవర్స్



పనులకు మంత్రి పి. నారాయణ మంగళవారం భూమిపూజ చేశారు. మొత్తం 37,48,847 చదరపు అడుగుల విస్తీర్ణంతో కలిగిన ఈ టవర్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో నిర్మించనున్నారు.క్వాంటం వ్యాలీలో మొత్తం ఎనిమిది టవర్లను నిర్మించాలని తలపెట్టామని, అందులో భాగంగానే ఈ మొదటి రెండు టవర్ల నిర్మాణం ప్రారంభమైందని వివరించారు. రక్షణ, వైద్యం, బ్యాంకింగ్ రంగాలతో పాటు ప్రకృతి వైపరీత్యాల నష్ట నివారణలో క్వాంటం కంప్యూటింగ్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు."అమరావతి రాజధాని ప్రాంతంలోని 'క్వాంటం వ్యాలీ' ప్రాజెక్ట్ కోసం 50 ఎకరాల భూమిని కేటాయించి, ఎనిమిది టవర్లను నిర్మించాలని ముఖ్యమంత్రి ప్రణాళిక రూపొందించారు. అదే సమయంలో, క్వాంటం వ్యాలీ మిషన్ నిర్వహణ కోసం ఒక భవన నిర్మాణం విజయవంతంగా సాగుతోంది. ఇది పూర్తయ్యాక, అక్కడ మిషన్‌కు సంబంధించిన పరికరాలను ఏర్పాటు చేయవచ్చు. మొత్తం ఎనిమిది భవనాలకు సంబంధించిన నమూనాలు (డిజైన్లు) సిద్ధం చేశాం. వాటిలో రెండింటికి ఈ రోజు శంకుస్థాపన జరిగింది" – పి.నారాయణ, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిఎక్స్? ద్వారా తెలిపిన విషయం : గత నెలలో కురిసిన భారీ వర్షాల వల్ల కొంత అంతరాయం కలిగింది. ప్రస్తుతం పనులు వేగవంతం అయ్యాయి. ప్రతి రెండు నెలలకు ఆరు అంతస్తుల చొప్పున నిర్మాణం పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామని మంత్రి నారాయణ ఎక్స్? ద్వారా తెలిపారు. అసెంబ్లీ, హైకోర్టు పునాది పనులతో పాటు ప్రజాప్రతినిధుల నివాసాల నిర్మాణాలు కూడా చివరి దశకు చేరాయని, నవంబర్ 11 తర్వాత వీటి ప్రారంభోత్సవాలు వరుసగా ఉంటాయని మంత్రి ప్రకటించారు.

శ్రీశైలంకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు.. తెలుగు రాష్ట్రాలకే గర్వకారణం

అమరావతి, అక్టోబర్ 13:



శ్రీశైలం ప్రాజెక్టుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కడం తెలుగు రాష్ట్రాలకే గర్వకారణమని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. విద్యుత్ ఉత్పత్తితో పాటు ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందిస్తున్న బహుళార్థ సాధక ప్రాజెక్టు శ్రీశైలం అని తెలిపారు. దశాబ్దాలుగా లక్షలాది ప్రజల తాగునీటి, సాగునీటి అవసరాలను శ్రీశైలం జలాశయం తీరుస్తోందని చెప్పారు. భారీ వరదలను తట్టుకున్న శ్రీశైలం డ్యామ్ నిర్మాణ పటిష్ఠతకు అంతర్జాతీయ గుర్తింపు దక్కడం ఆనందదాయకమన్నారు.సీఎం చంద్రబాబు ముందుచూపుతో పట్టిసీమ ప్రాజెక్టు అందుబాటులోకి రావడం వల్ల రాయలసీమకు శ్రీశైలం జలాల వినియోగంలో ఎంతో ప్రయోజనం కలిగిందని మంత్రి వెల్లడించారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు 500 టీఎంసీల నీటిని అందించడంతో శ్రీశైలం జలాలను రాయలసీమ అవసరాలకు వినియోగించుకునేందుకు వెసులుబాటు కలిగిందన్నారు. కృష్ణా డెల్టా రైతులకు నీరందిస్తూనే రాయలసీమ సాగు, తాగునీటి అవసరాలకు శ్రీశైలం జలాశయం అండగా నిలుస్తోందని చెప్పుకొచ్చారు. జలవనరుల సమర్థ వినియోగం, ప్రజల అవసరాలకు ప్రాధాన్యమివ్వడంలో చంద్రబాబు దూరదృష్టి స్పష్టమవుతోందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు ఇంజినీరింగ్ పటిష్ఠత, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, బహుముఖ ప్రయోజనాలకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తింపు నిదర్శనమని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌పై ఎస్ఈసీ ఏం చెప్పారంటే



అమరావతి, అక్టోబర్ 13:
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో కీలక సమావేశం నిర్వహించామని ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ తెలిపారు. రాష్ట్రంలోని 20 గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు గాను, ఒక్క పార్టీ మినహా మిగతా 19 పార్టీల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజయరయ్యారని చెప్పారు. సంబంధిత విభాగాల నుంచి గెజిట్ నోటిఫికేషన్ రావాలని, ఎన్నికలకు సిద్ధంగా ఉన్నట్లు ప్రభుత్వం తెలిపిన తరువాతే నోటిఫికేషన్ గురించి ఆలోచిస్తామని తెలిపారు. కుల ధృవీకరణ పత్రాలు, నేటివిటీ (నివాస) సర్టిఫికెట్లను త్వరగా జారీ చేయాలని రాజకీయ పార్టీలు విజ్ఞప్తి చేశాయన్నారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రభావితం చేసే మద్యం ప్రవాహాన్ని కంట్రోల్ చేయాలని ఎన్నికల సంఘానికి సూచించారని చెప్పారు.పండుగ రోజులను బట్టి ఎన్నికల షెడ్యూల్ లేదా తేదీలను పరిశీలించాలని రాజకీయ పార్టీల కోరాయని ఎస్ఈసీ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు, నామినేషన్ కేంద్రాల వద్ద తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలని అభ్యర్థన వచ్చిందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు పకడ్బందీగా సీసీటీవీ (జజుఎ) కవరేజ్ ఏర్పాటు చేయాలని కోరారని అన్నారు.సమస్యాత్మక, అతి సమస్యాత్మక, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక పోలీసు బలగాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారని అనిల్ చంద్ర తెలిపారు. పత్రాలను తీసుకోవాలంటూ రాజకీయ పార్టీలు చేసిన విజ్ఞప్తిని కన్సిడర్ చేస్తామని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా పేర్కొన్నారు.

ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి ఉత్సవాలు – అన్నపూర్ణాదేవి అలంకారంలో దుర్గమ్మ

విజయవాడ:
విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఇవాళ మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. దేవి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగుతుంది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.అన్నపూర్ణాదేవి అలంకారం విశిష్టత: అన్నం పరబ్రహ్మ స్వరూపమని ఉపనిషత్తులు చెబుతున్నాయి. అన్నం సర్వజీవనాధారం, అన్నం లేనిదే జీవులకు మనుగడ లేదు. సకల జీవులకు అన్నం ప్రసాదించే దేవత అన్నపూర్ణాదేవి. తన ఎడమ చేతిలోని బంగారు పాత్రలో ఉన్న అమృతాన్నం, వజ్రాలు పొదిగిన గరిటతో తన భర్త అయిన ఈశ్వరునికి భిక్షగా అమ్మవారు అందించే



అంశం అద్భుతం. సర్వపుణ్య ప్రదాయకం. లోకంలో జీవుల ఆకలిని తీర్చడం కన్నా మిన్న ఏదీ లేదు. ఈ అలంకారంలోని దుర్గమ్మను దర్శించుకుంటే ఇతరులకు సైతం అన్నదానం చేసే సౌభాగ్యాన్ని పొందుతారనేది ప్రతీతి. దుర్గమ్మకు ద్వారకా తిరుమల సారె: ద్వారకా తిరుమల దేవస్థానం నుంచి ఆలయ ఈవో త్రినాథరావు, పాలకమండలి సభ్యులు దుర్గమ్మకు సారె సమర్పించారు. ఈ క్రమంలో వారికి దుర్గామల్లేశ్వరస్వామి దేవ స్థానం ప్రతినిధులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.మరోవైపు అన్నపూర్ణదేవి అలంకరణలోని దుర్గమ్మను దర్శకుడు బోయపాటి శ్రీను దర్శించుకున్నారు. జగన్మాత దర్శనం కోసం చేసిన ఏర్పాట్లు చాలా బాగున్నాయని, భక్తులు ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారని బోయపాటి అన్నారు. దసరా అంటే బెజవాడ కనకదుర్గమ్మ తల్లి అని చెప్పుకునేలా భవిష్యత్?లోనూ ఈ వైభవం కొనసాగాలని ఆకాంక్షించారు. ఇంత చక్కగా ఏర్పాట్లు చేసిన ఆలయ యంత్రాంగాన్ని అభినందించారు. ఉత్సవాలకు తరలివస్తున్న భక్తులకు లైన్లలో వాటర్ బాటిళ్లు అందిస్తూ, పారిశుధ్య సేవలందిస్తున్న పీహెచ్ఎఫ్ఏ సేవలనూ ఆయన ప్రశంసించారు.

ఐదేళ్ల బాలుడి కిడ్నాప్ – ముగ్గురిని అరెస్ట్ చేసిన పోలీసులు

తూర్పుగోదావరి జిల్లా:ఐదేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన కేసులో ముగ్గురు నిందితులను అనపర్తి పోలీసులు అరెస్ట్ చేశారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి సీఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజమహేంద్రవరం ఈస్ట్ జోన్ డీఎస్పీ బి.విద్య ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అనపర్తి శివారులో గుడారాలు వేసుకుని జీవనం సాగిస్తున్న రాసూరు బ్రహ్మరాజు–పద్మ దంపతుల చిన్న కుమారుడు కృష్ణ (5) గత నెల 23న అనపర్తి ఐఎల్‌టీడీ సెంటర్ వద్ద అదృశ్యమయ్యాడు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో బాలుడి తల్లిదండ్రులు అదే రోజు రాత్రి అనపర్తి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు 5 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చేపట్టారు.సాంకేతిక ఆధారాల సహాయంతో పరిశీలిస్తూ దాదాపు 15 రోజుల పాటు శ్రమించి బాలుడు పిఠాపురంలో ఉన్నట్లు గుర్తించారు. ద్వారపూడికి చెందిన ఇండుగమల్లి కుమారి, పిఠాపురం ఇందిరానగర్‌కు చెందిన మోర్తా నాగార్జున, కోరుకొండకు చెందిన పాత నేరస్థుడు, రౌడీషీటర్ ఏడిద విజయ్‌కుమార్ కలిసి ఈ కిడ్నాప్‌కు పాల్పడినట్లు డీఎస్పీ విద్య చెప్పారు. బాలుడిని హైదరాబాద్ తరలించి విక్రయించడానికి సిద్ధమవుతున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు పిఠాపురం ఇందిరానగర్‌లోని నాగార్జున ఇంటిపై దాడి చేసి బాలుడిని



సురక్షితంగా రక్షించారు. ఈ కేసును విజయవంతంగా ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పోలీసులను డీఎస్పీ విద్య అభినందించారు.'ఇబ్బందుల కారణంగా ద్వారపూడికి చెందిన కుమారి, పిఠాపురం వాసి నాగార్జున, విజయ్‌లతో కలిసి పిల్లలను కిడ్నాప్ చేశారు. హైదరాబాద్, ముంబై వంటి నగరాల్లో బిక్షాటన ముఠాలకు విక్రయించి డబ్బు సంపాదించాలని పథకం పన్నారు. పథకం ప్రకారమే అనపర్తి శివారు గుడారాల వద్ద ఒంటరిగా ఆడుకుంటున్న అయిదేళ్ల బాలుడు కృష్ణను కిడ్నాప్ చేసి పిఠాపురంలోని నాగార్జున ఇంట్లో, కొద్దిరోజులు విజయ్ ఇంట్లో మారుస్తూ దాచారు. బాలుడిని హైదరాబాద్ తరలించి విక్రయించడానికి సిద్ధమవుతున్నారన్న పక్కా సమాచారంతో మా టీం బాలుడిని సురక్షితంగా రక్షించింది

'గ్రూప్-1' అప్పీళ్లపై తీర్పు రిజర్వ్



అమరావతి: వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్–1 జవాబుపత్రాల మూల్యాంకనంలో అక్రమాలను నిర్ధారిస్తూ సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీళ్లపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. దీంతో తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు న్యాయస్థానం ప్రకటించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ డి.రమేశ్, జస్టిస్ హరిహరనాథ శర్మ ధర్మాసనం ఉత్తర్వులు ఇచ్చింది. గ్రూప్–1 జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని నిర్ధారించడంతో పాటు పరీక్షను రద్దు చేసి తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చిలో 13న తీర్పు ఇచ్చారు. దీన్ని సవాల్ చేస్తూ ఏపీపీఎస్సీ, ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు, పొందనివారు వేర్వేరుగా ధర్మాసనం ముందు అప్పీళ్లు దాఖలు చేశారు. వాస్తవాలు తేల్చేందుకు హైకోర్టు సీఐడీ డీజీ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసింది. అక్రమాలు, ఫోర్జరీ ఆరోపణలపై దర్యాప్తు పూర్తి చేసి సిట్ తుది నివేదిక దాఖలు చేసింది.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..